

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శనివారం, మే 9, 2026 | పేజీలు :7


## చేపల ఉత్పత్తి పెంపుపై
# ప్రత్యేక కార్యాచరణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
### మత్స్యకార సంఘాలు బలోపేతం కావాలి




**గద్వాల మే 08(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, మత్స్యకార సంఘాలు మరింత బలోపేతం కావడానికి సభ్యత్వాలను పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్ లో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్య అధికోత్పత్తి,వ్యాధి నివారణ,చెరువుల్లో కలుపు మొక్కల నివారణపై మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వ్యవసాయ అనుబంధ రంగాల్లో మత్స్యశాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న కలెక్టర్,జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక కార్యాచరణ

## జనగణన స్వీయ గణనకు
# మే 10 వరకు అవకాశం

### మేయర్ మమత



నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల ఆదరాభిమానాలు
# మరవలేనివి
### -బదిలీపై వెళ్లిన కలెక్టర్ బాధావత్ సంతోష్




నాగర్ కర్నూల్ : మే 08 (ప్రజా జ్యోతి)నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల ఆధారాభిమానాలు మరువలేనివని బదలిపై వెళ్లిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్గా 2 సంవత్సరాల పాటు సేవలందించి, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన ఐఏఎస్ ల బదిలీల్లో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్

## మే 11 నుంచి ఇంటింటి జనగణన
# పకడ్బందీగా నిర్వహించాలి

### సెన్సస్ డైరెక్టర్ భారతి హోలీకేరి

**మహబూబ్‌నగర్, మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మే 11 నుంచి ప్రారంభం కానున్న ఇంటింటి జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలంగాణ సెన్సస్ డైరెక్టర్ భారతి హోలికేరి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల్లో చేపట్టనున్న రెండో విడత జనగణన ఏర్పాట్లపై ఆమె సమీక్ష నిర్వహించారు.



# చేపల ఉత్పత్తి పెంపుపై ప్రత్యేక కార్యాచరణ

చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ జలాశయాల్లో నాణ్యమైన చేప పిల్లలను సకాలంలో వదిలేందుకు రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్‌తో మాట్లాడతానన్నారు.చెరువుల్లో ప్లాస్టిక్,ఇతర వ్యర్థాలు చేరకుండా మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే వాటిని పునరుద్ధరించడం సులభమవుతుందని తెలిపారు.రుణాల చెల్లింపుల విషయంలో అవగాహన కల్పించి, కొత్త రుణాలు పొందేలా సంఘాల అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు.ఇందిర మహిళా శక్తి,స్త్రీనిధి,ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాల మహిళలు రుణాలు పొందుతూ కులవృత్తిని అభివృద్ధి చేసుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు.బ్యాంకర్లు,సంఘాల అధ్యక్షులు,సభ్యులతో త్వరలో సమన్వయ సమావేశం నిర్వహించి మత్స్యకారులకు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పీఎండీడీకేవై జిల్లాగా ఎంపిక కావడంతో వ్యవసాయం,అనుబంధ రంగాల్లో పురోగతి సాధించేందుకు మంచి అవకాశం లభించిందన్నారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వంటి పథకాలను అర్హులైన మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చేపలకు మంచి ధరలు రావాలంటే డిమాండ్ ఉన్న ఇతర ప్రాంతాలకు కూడా రవాణా చేయాలని సూచించారు.ఫిష్ పాండ్స్‌లో చేపలు త్వరగా పెరుగుతాయని,వాటిపై మత్స్యకారులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.చేపల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను,మత్స్యకారులు పట్టిన చేపల విశేషాలను సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు,వీడియోల రూపంలో ప్రచారం చేస్తే ఆదాయం పెరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు.సదస్సులో మత్స్యకారులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి షకీలా భాను,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, ఎల్డీఎం శ్రీనివాసరావు,జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,పలు మత్స్యకార సంఘాల అధ్యక్షులు,సభ్యులు,మత్స్యకారులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల ఆదరాభిమానాలు మరవలేనివి

బాదావత్ సంతోష్ కు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ భవనంలో జిల్లా రెవెన్యూ,వివిధ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు కలెక్టర్‌కు శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు కలెక్టర్ సేవలను కొనియాడుతూ జిల్లా కలెక్టర్ పరిపాలనా దక్షత,ప్రజలపై చూపిన సేవాభావాన్ని,విద్యా,వైద్య సేవలపై జిల్లాలో పర్యటించి చేసిన సేవలను ప్రశంసించారు.ఈ

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ

కలెక్టర్ బాదవత్ సంతోష్ కలిసి పనిచేయడం సంతోషనీయమని ఆయన తో కలిసి పని చేసిన సందర్భంతో ఆయన తీసుకున్న నిర్ణయాలపై ఎస్పీ అభినందించారు.కలెక్టర్ గా సేవలందించి ప్రజల, అధికారుల,ప్రతినిధుల మన్ననలు పొందారని ఈ

సందర్భంగా కొనియాడారు.అనంతరం బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రస్తుత ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా

లో కలెక్టర్ గా పనిచేసిన కాలం తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైందని,జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో అధికారులు,ఉద్యోగులు సమన్వయంతో పని చేయడం వల్లే అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని,విద్య వైద్యంపై అధికారుల చిత్తశుద్ధితోనే నేడు పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం రావడం జరిగిందని,జిల్లాలో వైద్య సేవలను గ్రామీణ స్థాయిలో విస్తరించడం ద్వారా ప్రజల ఆరోగ్యాల సంరక్షణకు కృషి చేయడం జరిగిందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,రైతు సంక్షేమం,విద్య,వైద్యం, తాగునీరు వంటి అంశాల్లో జిల్లా ముందంజలో నిలవడానికి అన్నీ శాఖలు కృషి చేసాయని,జిల్లా ప్రజలు తనపై చూపిన ఆదరణ,ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనివని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.అధికారుల సహకారం లేకుండా ఏ అభివృద్ధి సాధ్యంకాదని,ప్రతి ఉద్యోగి ప్రజా సేవను బాధ్యతగా భావించి పనిచేయాలని ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వేగంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు.జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు,అధికారులు, మీడియా ప్రతినిధులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నిర్వహించిన సందర్భంలో అధికారులు తీసుకున్న చొరవపై ఆయన ప్రత్యేకంగా అభినందనీయమని,జిల్లాలో నిర్వహించిన సర్పంచ్,మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించడం అధికారుల పాత్ర మరింత సమర్థతకు నిదర్శనం

అని అన్నారు.కొన్ని సందర్భాల్లో అధికారులపై కోపపడ్డ సందర్భాలు ఉంటాయని,అది పనిలో భాగమే అని ఎవరు దాన్ని గుర్తుపెట్టుకోవద్దని,

జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం,ఆర్డీవోలు,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగ సంఘ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనగణన స్వీయ గణనకు మే 10 వరకు అవకాశం

మహబూబ్‌నగర్, మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జనగణన--2027లో భాగంగా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10 వరకు మాత్రమే అవకాశం ఉందని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మేయర్ మమత పిలుపునిచ్చారు. స్వీయ జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో శుక్రవారం ముఖ్య ప్రణాళిక అధికారి, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన "జనగణన వాక్" కార్యక్రమాన్ని మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జనగణన--2027లో భాగంగా ముందుగా స్వీయ గణన, గృహాల లెక్కింపు, అనంతరం జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. గత నెల 26న ప్రారంభమైన స్వీయ గణన ఈ నెల 10తో ముగుస్తుందని చెప్పారు. ప్రజలు ఇంటి నుంచే మొబైల్ ఫోన్ ద్వారా 16 భాషల్లో స్వీయ గణన చేసుకునే సౌకర్యం ఉందని, ఇది చాలా సులభమని వివరించారు. ఈ నెల 11 నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి జనగణన ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.జనగణనలో ఇచ్చే వివరాలు కేవలం జనాభా లెక్కల కోసమే ఉపయోగిస్తారని, ఇతర అవసరాలకు వినియోగించబోరని స్పష్టం చేశారు. కుటుంబానికి ఒక ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, దీని ద్వారా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు. ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచేందుకే "జనగణన వాక్" నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కేవలం 10 నిమిషాల సమయం కేటాయించి సెల్‌ఫోన్ ద్వారానే స్వీయ గణన పూర్తి చేయవచ్చన్నారు. అవకాశం మరో రెండు రోజులు మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా క్రీడలు యువజన సర్వీసుల అధికారి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 11 నుంచి ఇంటింటి జనగణన పకడ్బందీగా నిర్వహించాలి

ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త తన క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భారతి హోలీకేరి మాట్లాడుతూ ఛార్జ్ అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాకులను మే 11, 12, 13 తేదీల్లో తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. ఆయా బ్లాకుల్లో హెచ్‌బీఎల్ (హౌస్ బేస్డ్ లిస్టింగ్) పరిశీలించి, లేఔట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు.మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని విధిగా సందర్శించి, గృహాల వారీగా జాబితా రూపొందించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గృహాల జాబితా తయారీ సమయంలో ఒక్క గృహాన్ని కూడా వదలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.మండల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి జనగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసి జనగణన ప్రక్రియను 100 శాతం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జ్యోత్స్న దేవి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణపై అవగాహన..



మహబూబ్‌నగర్, మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో ) "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లావ్యాప్తంగా వడదెబ్బ నివారణ, క్షయ నిర్ధారణ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించారు.వడదెబ్బ నివారణ చర్యల్లో భాగంగా ప్రజలకు, ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కూలీలకు అవగాహన కల్పించారు. మొత్తం 189 మంది కూలీలకు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి 2052 ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. క్షయ నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుండేడ్, ఉడిత్యాల గ్రామాల్లో 173 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. అదనంగా 13 మందికి తెమడ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇంటింటి సర్వే చేపట్టారు. మొత్తం 835 గృహాలను సందర్శించి నీటి నిల్వలను పరిశీలించగా 30 గృహాల్లో లార్వా గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అలాగే జ్వరంతో బాధపడుతున్న 39 మందిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

# ఇంటర్మీడియట్-2026 సప్లమెంటరీ అడ్వాన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## :జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల మే 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లాలో సప్లమెంటరీ అడ్వాన్స్ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఇంటర్ విద్య,రెవెన్యూ,పోలీసు,ఆర్టీసీ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఈనెల 13వ,తేదీ నుండి 21వ,తేదీ వరకు జరిగే ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో 10 పరీక్షా కేంద్రాల్లో 3447 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 2434 సెకండ్ ఇయర్ 1013 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు.పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్,ఫ్లయింగ్ స్క్వాడ్లు,డిపార్ట్మెంట్ అధికారులు,సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంతో పాటు పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ శంకర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, రెవెన్యూ శాఖ అధికారి మంజుల,ఆర్టీసీ అధికారి సునీత,విద్యుత్ శాఖ,విద్యా శాఖ సహాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి లో మెగా పశు వైద్య శిబిరం



**వంగూర్ మే 8 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి లో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికఆధ్వర్యంలో భాగంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సమన్వయ సంక్షేమ శాఖ సభ్యులు ఖంచీరెడ్డి మరియు గ్రామ సర్పంచ్ మల్లెపాకుల వెంకటయ్య ,మరియు డిప్యూటీ సర్పంచ్ వేమారెడ్డి, మరియు వంగూరు మండలం వ్యవసాయ అధికారి ప్రియదర్శని, మరియు గ్రామ కార్యదర్శి కృష్ణయ్య, కొండారెడ్డిపల్లి ాజుూ ప్రేమ్ కుమార్ హాజరు అదేవిధంగా కొండారెడ్డిపల్లి గ్రామ పాడి రైతులు మరియు పాల్గొనడం కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వంగూరు మండల పశు వైద్య అధికారి డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ రైతులకు ఎండాకాలంలో పశువులను ఏ విధంగా సంరక్షించుకోవాలి పలు సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా పాడి పశువులలో గర్భధారణ చికిత్స నిమిత్తం డిజిటల్ మల్టీపర్పస్ ఎండోస్కో ద్వారా నిర్వహించారు .అదేవిధంగా పాడీ పశువులలో వచ్చే వ్యాధుల గురించి వాటిని ఏ విధంగా నివారించుకోవాలో సూచనలు చేయడం,మరియు అదే విధంగా పాడి పశువులలో గర్భకోశ వ్యాధుల నివారణ సూచనలు జరిగింది.ఈ కార్యక్రమంలో వంగూరు మండల పశువైద్య సిబ్బంది మహేష్ జీఘా, లక్ష్మణ్ూూా ,చంద్రశేఖర్ూా ,గోపాలమిత్రులు వెంకటయ్య ,సైదులు శ్రీను ,నాగరాజు పాల్గొనడం జరిగింది.

# మత్స్యకారులకు అన్ని విధాల సహకారం

## – చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి, మే 8 (ప్రజాజ్యోతి):**
మత్స్యకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, చేపల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడం ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం నాగవరం శివారులోని రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకార రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపల్లో అధిక ప్రోటీన్ ఉండటంతో వైద్యులు వాటిని ఆరోగ్యానికి మేలు చేసే ఆహారంగా సూచిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన చేపలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని మండల కేంద్రాల్లో మత్స్యకారులు చేపల విక్రయాలు చేసుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మత్స్యకారులు ఈ అవకాశాలను వినియోగించుకుని మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. మత్స్యకారులకు మొబైల్ వాహనాలు, సబ్సిడీపై తక్కువ వడ్డీ రుణాలు అందిస్తామని తెలిపారు. వనపర్తి నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. నల్లచెరువు ప్రాంతాన్ని టూరిజం హబ్గా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే ఓపెన్ జిమ్తో పాటు పలు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు ప్రాధాన్యత కల్పిస్తూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో స్థానం కల్పించారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ చేపల వ్యాధుల నియంత్రణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చేపల విక్రయాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. పెబ్బేరు ఫిషరీస్ కళాశాల ప్రొఫెసర్ల సూచనలు తీసుకుని చేపల పెంపకంలో మెళకువలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్పేట మండలం చాకలిపల్లి గ్రామ మహిళా పారిశ్రామిక సహకార సంఘానికి ధ్రువపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, పెబ్బేరు మత్స్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవానంద్, సిఎస్సి ప్రతినిధి మాలిక్, ప్రజాప్రతినిధులు, మత్స్యకార సహకార సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాలు పెంచాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల మే 08(ప్రజా జ్యోతి):**
సామాజిక సేవా కార్యక్రమాలకు పేరుగాంచిన రెడ్ క్రాస్ సంఘం లో సభ్యత్వాలు పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు సర్ హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా శుక్రవారం "ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవము"ను పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో గద్వాలలోని రెడ్ క్రాస్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హెన్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదుకై కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో సిబ్బందిని నియమించి సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోజుకు 100 మంది చొప్పున జిల్లాలో కనీసం1500 సభ్యత్వాలు చేయాలని సూచించారు.రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులుగా చేరేందుకు రూ.1000 రుసుము మాత్రమే ఉండడంతో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ డే కేర్ సెంటర్ లో వయోవృద్ధులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి,నిర్వాహకులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంఘం జిల్లా చైర్మన్ అయ్యపు రెడ్డి,వైస్ చైర్మన్ తాహిర్,ఇతర సభ్యులు రమేష్,మోహన్ రావు,అక్బర్ బాషా,ధనలక్ష్మి,గంగాధర్ గౌడ్ మహేష్ నాయుడు,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన మధు మోహన్

గద్వాల మే 08(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గా సి.హెచ్.మధు మోహన్ శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధు మోహన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.అనంతరం వివిధ శాఖల పలువురు అధికారులు అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్ఛాలు,మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రత్యేక పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## పశు వైద్యాధికారి డాక్టర్ ఉష

### పాలవాయిలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం





మల్దకల్ మే 8(ప్రజా జ్యోతి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమంలో శుక్రవారం పాలవాయి గ్రామంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం,మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుజాత ఆంజనేయులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాలవాయి పశు వైద్య అధికారి డాక్టర్ ఉష మాట్లాడుతూ,పశువుల ఎదను సకాలంలో గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని సూచించారు.దూడలకు సమయానికి ముర్రుపాలు తాగించడం,నట్టల నివారణ మందులు వేయించడం వంటి అంశాల్లో రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.వేసవి కాలంలో పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ పశువులకు ఎల్లప్పుడూ చల్లటి తాగునీరు అందించాలని,తగినంత గాలి,నీడ ఉండే ప్రదేశాల్లోనే కట్టేయాలని సూచించారు. ఉదయం 11 గంటల లోపు,సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పశువులను మేపుకు తీసుకెళ్లాలని రైతులకు సూచించారు.పశువులు వడదెబ్బకు గురైతే వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.సర్పంచ్ సుజాత ఆంజనేయులు మాట్లాడుతూ,పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు.పశువుల పోషణలో సమతుల్య ఆహారం,పోషకాహారంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక పశు వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిబిరంలో భాగంగా 4 పశువులకు చూడి పరీక్షలు,8 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు.25 దూడలకు నట్టల నివారణ మందులు తాపించగా,200 గొర్రెలకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత ఆంజనేయులు,పశుపోషకులు,పశు వైద్య సిబ్బంది యుగేందర్ రెడ్డి,రాము,మధు,గోపాలమిత్ర శాంతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ మైనార్టీ సెల్ పదవులకు ఈ నెల 11 నుంచి దరఖాస్తులు



**వనపర్తి, మే 8 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగ జిల్లా, పట్టణ, మండల అధ్యక్ష పదవుల కోసం ఈ నెల 11 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఏఐసీసీ మైనార్టీ అబ్జర్వర్ మోయిజ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనార్టీ నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన మోయిజ్‌కు మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి కూడా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మండలాలు, మున్సిపాలిటీల్లో మైనార్టీ సెల్ కార్యకలాపాలు, నాయకుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. కొత్త కార్యవర్గాల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని, ఆసక్తి ఉన్న ఆశావాహులు దరఖాస్తు చేసుకోవాలని మోయిజ్ సూచించారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ రియాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు తైలం శంకర్ ప్రసాద్, మైనార్టీ నాయకులు ఎండి బాబా, కమ్మర్ రెహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సమ్మర్ కంప్యూటర్ కోర్సు తరగతులు ప్రారంభం



**నారాయణపేట ప్రతినిధి మే 08 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా కొలంపల్లి అష్రఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొలంపల్లి మరియు పరిసర ప్రాంతాల విద్యార్థుల కోసం మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా కొలంపల్లిలో అష్రఫియా కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌ను రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత సమ్మర్ కంప్యూటర్ కోర్సు తరగతులను సయ్యద్ జలాల్ హుస్సైనీ అష్రఫీ సజ్జాదా నషీన్ బార్గాహ్ ఖతాలియా కొలంపల్లి మరియు భష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.వారితో పాటు కొలంపల్లి సర్పంచ్ ఎం బాలూ, ఉపసర్పంచ్ బజరంగ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అష్రఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి హాజీ మహమ్మద్ షఫీ చాంద్ మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఉచిత కంప్యూటర్ కోర్సు మే 09 శనివారం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆరో తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ ఉచిత కంప్యూటర్ కోర్సులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఫ్రీ కంప్యూటర్ కోర్సులో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా కొలంపల్లిలో దరఖాస్తు ఫారమ్ నింపి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా భష్మరాజ్ ఫౌండేషన్ తరఫున అష్రఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ కొలంపల్లి కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ కోసం రూ.85 వేల చెక్కును డాక్టర్ రాజ్‌కుమార్ రెడ్డి అందజేశారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ హుస్సైనీ అష్రఫీ, మహమ్మద్ తాజుద్దీన్, ఫజల్ అహ్మద్, సయ్యద్ దస్తగీర్ హుస్సైనీ, హాఫిజ్ జలాల్‌తో పాటు భష్మరాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేర్చడం జరిగింది



**నారాయణపేట ప్రతినిధి మే 08 ప్రజా జ్యోతి**
శుక్రవారం నారాయణపేట సింగారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి రిటైర్డ్ డి డి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ఉద్యానవనాధికారి జిల్లా వ్యవసాయ అధికారి ఇతర ప్రజాప్రతినిధులు ఎఫ్పీఎస్ సభ్యులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించేలా చర్యలు తీసుకోవాలి. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డి వేణుగోపాల్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సాయిబాబా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ కాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## :పశు వైద్యురాలు డాక్టర్ స్వరూప రాణి

వడ్డేపల్లి మే 08(ప్రజా జ్యోతి):బుడమర్సు లో శుక్రవారంపి వి సి శాంతి నగర్ పశు వైద్య సంవర్ధక శాఖ టీ జీ ఎల్ డి ఏ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 16 మంది రైతులకు చెందిన 37 గేదెలు 6 ఆవులకు గర్భ కోశ పరీక్షలు నిర్వహించడం జరిగింది.18 గేదెలు,1ఆవు కట్టినవి.17 గేదెలు,1ఆవు కట్ట లేదు.మిగిలిన వాటికి తగిన చికిత్సలు మందులు ఉచితంగా ఇచ్చారు.23 ఆవులు,గేదెలకు సాధారణ చికిత్సలు చేశారు.53 దూడలతో గ్రామం లో ప్రదర్శన చేశారు.30 కేజీల గడ్డి విత్తనాలు రైతులకు ఇచ్చారు.వేసవిలో పశు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి రైతులకు అవగాహన కల్పించారు.170 మేకలకు నట్టలు నివారణ మందులు తాగించారు.150 కోళ్లకు రోగాలు బట్టి మందులు ఇచ్చి,చికిత్సలు చేశారు.శిబిరంను సర్పంచ్ గోవిందమ్మ ప్రారంభం చేశారు.మండల పశు వైద్యురాలు డాక్టర్ స్వరూప రాణి,మండల వ్యవసాయ అధికారి రాధ,ఎల్ ఎస్ ఏ లు లతీఫ్,శాంతి,ఏఈఓ వినోద్,సిబ్బంది రవి,కృష్ణ,గోపాల మిత్రలు సాగర్,లక్ష్మన్న లు పాల్గొన్నారు.



# పీఎం శ్రీ పాఠశాలల్లో 15 రోజుల పాటు సమ్మర్ క్యాంపులు

**-విద్యార్థుల సమగ్ర వికాసానికి అరుదైన అవకాశం**

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఉ ఎక్స్-ఆఫిషియో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, సమగ్ర శిక్ష, నారాయణపేట, శ్రీ గోవిందరాజు, ఎం.ఎస్సి., ఎం.ఎడ్., పీహెచ్‌డీ**

**నారాయణపేట ప్రతినిధి మే 08 ప్రజా జ్యోతి**

విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, కళా నైపుణ్యాలు, క్రీడా స్ఫూర్తి, శాస్త్రీయ దృక్పథం మరియు సామాజిక అవగాహన పెంపొందించే లక్ష్యంతో నారాయణపేట జిల్లాలోని 17 పీఎం శ్రీ పాఠశాలల్లో 15 రోజుల పాటు ప్రత్యేక సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఉ ఎక్స్–ఆఫిషియో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్, సమగ్ర శిక్ష, శ్రీ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమ్మర్ క్యాంపులు మే 11 నుండి మే 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించబడతాయని, జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలతో పాటు సమీపంలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఈ క్యాంపుల్లో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.వేసవి సెలవులను సార్థకంగా వినియోగించుకునేలా విద్యార్థులకు ఆటపాటలతో కూడిన అభ్యాసం, ఆనందభరితమైన నేర్చుకోవడం, అనుభవాత్మక విద్య, జీవన నైపుణ్యాల పెంపు, సృజనాత్మక కార్యకలాపాలు ప్రధాన లక్ష్యంగా ఈ క్యాంపులు రూపకల్పన చేయబడ్డాయని పేర్కొన్నారు.

సమ్మర్ క్యాంప్‌లో నిర్వహించనున్న ముఖ్య కార్యక్రమాలుఈ 15 రోజుల క్యాంపులో విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా:

- సంగీతం, శాస్త్రీయ నృత్యం, జానపద కళలు
- చిత్రలేఖనం, కథా రచన, కథా వినిపింపు కార్యక్రమాలు
- కుట్టు, అల్లిక, చేతిపనులు వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాల పెంపు
- చెస్, ఇండోర్ గేమ్స్, క్రీడా పోటీలు, యోగా, ఫిట్‌నెస్ కార్యక్రమాలు
- గణిత నమూనాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ
- సాధారణ సైన్స్ ప్రయోగాలు, శాస్త్రీయ ఆలోచనలకు ప్రోత్సాహం
- క్విజ్ పోటీలు, మాక్ పార్లమెంట్, చర్చా వేదికలు
- భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమాలు -- భాషా నైపుణ్యాల అభివృద్ధి
- స్థానిక కళలు, సంస్కృతి, వారసత్వంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

విద్యార్థులకు ఈ క్యాంపుల సమయంలో ఆరోగ్యకరమైన అల్పాహారం, తగిన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన పర్యవేక్షణతో కూడిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

**ప్రధానోపాధ్యాయులే క్యాంప్ ఇన్‌చార్జ్‌లు**

ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో సంబంధిత ప్రధానోపాధ్యాయుడు క్యాంప్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని, ప్రతిరోజూ క్యాంపు నిర్వహణను పర్యవేక్షిస్తూ విద్యార్థుల హాజరు, కార్యక్రమాల అమలు, భద్రత, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తారని డీఈఓ తెలిపారు.

**తల్లిదండ్రులకు, విద్యార్థులకు పిలుపు**

ఈ సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు భవిష్యత్ విద్యాభ్యాసానికి దృఢమైన పునాది వేస్తాయని పేర్కొన్న డీఈఓ శ్రీ గోవిందరాజు, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.“వేసవి సెలవులు కేవలం విశ్రాంతికే కాదు... విజ్ఞానానికి, వినోదానికి, వ్యక్తిత్వ వికాసానికి వేదిక కావాలి” అని ఈ సందర్భంగా డీఈఓ పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాల పెంపు కోసం భవన నిర్మాణ కార్మికులు సమర శీల పోరాటాలకు సిద్ధంకండి.

### తెలంగాణ ప్రగతిశీల మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ( టి యు సి ఐ) రాష్ట్ర కార్యదర్శి

**నారాయణపేట ప్రతినిధి మే 08 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రగతి శీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘశీ( టి యు సి ఐ) నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.నరసింహ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సాంబ శివుడు బి ఓ సి రాష్ట్ర కార్యదర్శి టి యు సి ఐజిల్లా కార్యదర్శి బోయిన్పల్లి రాము హాజరై మాట్లాడుతూ దేశంలో భవన నిర్మాణ రంగం వ్యవసాయ రంగం తర్వాత రెండవది మన రాష్ట్రంలో సుమారుగా 30 లక్షల మందికి పైగా జీవిస్తున్నారు వీరి కోసం 1996లో చట్టం వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో 2009 నుండి అమలు లోకి వచ్చింది. నిర్మాణ రంగా కార్మికుల యొక్క తెలివి చాలా అమూల్యమైనది దేశంలో తాజ్ మహల్, బాక్రానంగల్ కూతుబ్మినార్ నుండి రాష్ట్రంలో ఉన్న జూరాల ప్రాజెక్ట్, నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యామ్ ల వరకు వాటి నిర్మాణం లో శ్రమ చేసిన వారు భవన నిర్మాణ కార్మికులు కానీ అలాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలు కొనింటిని సహజ మరణం, ప్రమాద మరణం కు ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రవేట్ ఇన్సూరెన్సు కంపెనీలకు ఇవ్వడానికి పునుకున్నారు వాటిని విరామించుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్బంగా డిమాండ్ చేస్తూనమని అన్నారు. సంక్షేమ బోర్డులో జమ అయిన నిర్మాణ కార్మికుల యొక్క డబ్బులను నిర్మాణ కార్మికుల కోసం మాత్రమే ఖర్చు చేయాలనీ సూచించారు. అదే విదంగా 2009 నుండి




ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా లో మన తెలంగాణ ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘశీ ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులకు కొన్ని వేల కోట్ల రూపాయలను ఇప్పించడంలో మన సంఘశీ ముందు వరసలో ఉంది. అలాగే కార్మికుల యొక్క పెండింగ్ దరఖాస్తుల విషయం లో కూడా కార్మికులను తీసుకెళ్లి అధికారులను నిలదీసి సమస్యలు పరిష్కరించడం లో కూడా మన సంఘశీ ముందు ఉన్నదని తెలిపారు. కనుక మన సంఘశీ ఇచ్చే పిలుపులో కార్మికులంతా వచ్చి మన హక్కులను సాధించుకోవలని కోరారు. 25న ముందు జరిగే కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి ఓ సి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, సహాయ కార్యదర్శి కనుక రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మెల్ తిమ్మన్న, హనుమంతు, నగేష్, దేవప్ప, అశోక్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఫరీద్ చిచ్చా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మే 8 ( ప్రజా జ్యోతి )**

జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫరీద్ చిచ్చా మృతి చెందడం పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఫరీద్ చిచ్చా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే అక్కడికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫరీద్ చిచ్చా కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఫరీద్ చిచ్చా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## జడ్చర్ల మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా మధుసూదన్ నాయక్ బాధ్యతల స్వీకరణ



**జడ్చర్ల, మే 8 ( ప్రజా జ్యోతి )**

జడ్చర్ల మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా మధుసూదన్ నాయక్ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపాలిటీ వివిధ విభాగాల అధికారులతో పాటు కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయ సిబ్బంది అందరూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి లబ్ధిదారుడు మార్కౌట్ చేసుకునే విధంగా పూర్తి వివరాలు అందించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, టీపీవో, ఏఈ, ఎస్ఐ, ఆర్ఐ, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న మైనారిటీ గురుకులంలో 5వ,తరగతిలో ప్రవేశాలకు ఎంపిక

గద్వాల మే 08(ప్రజా జ్యోతి):తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాసంస్థల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల బాలికల--1,గద్వాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ,తరగతిలో ప్రవేశాల కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నాన్–మైనారిటీ విద్యార్థులను డిప్ విధానం ద్వారా ఈ నెల 11న మధ్యాహ్నం 2:30 గంటలకు గద్వాలలోని పాఠశాల ప్రాంగణంలో ఎంపిక చేయనున్నట్లు ప్రిన్సిపల్ భవాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నాన్–మైనారిటీ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఆమె పేర్కొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పశు వైద్య శిబిరం

**గండీడ్, మే 8 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గండీడ్ వెటర్నరీ హాస్పిటల్‌లో గురువారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వెటర్నరీ డాక్టర్ నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ యాదవ్ మాట్లాడుతూ రైతులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘాల అధ్యక్షుడు భగవంతు రెడ్డి, వెటర్నరీ సిబ్బంది రాములు, వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు హాజరై శిబిరాన్ని వినియోగించుకున్నారు.



# నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన విజయవంతం చేయాలి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్ పిలుపు**



**గండీడ్, మే 8(ప్రజా జ్యోతి):**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. పరిగి నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి కల్పనలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.
హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, రైల్వే ఆధునీకరణ, జాతీయ రహదారుల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, ఐటీ రంగ ప్రోత్సాహం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధాని మోడీ దూరదృష్టితో పాలన అందిస్తున్నారని కొనియాడారు. ప్రధాని పర్యటన సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు పరిగి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బీజేపీ బలాన్ని చాటాలని శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పాల్గొని సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, బీజేపీ శ్రేణులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభ విజయవంతానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేటలో  జనగణనపై అవగాహన వాక్ కార్యక్రమం

**-ఈ నెల 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం.**

**-ఈ నెల 11 నుంచి జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం.**



**నారాయణపేట ప్రతినిధి మే 08 ప్రజా జ్యోతి**
జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. జనగణన--2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు  సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని ఈ నెల 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు.
ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు.
ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ కాఘువాహన్, నారాయణ పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, కౌన్సిలర్లు సత్య రఘుపాల్, కల్పన, సత్యమ్మ, గొల్ల రవి,  డీ వై ఎస్.వో వెంకటేష్ శెట్టి, మున్సిపల్ కమిషనర్ శంకర్, జిల్లా అధికారులు,తహసీల్దార్లు,సిబ్బంది,యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు చేపల పెంపకంపై అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్, మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు చేపల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకురాలు రాధ రోహిణి మాట్లాడుతూ చెరువుల్లో కలుపు మొక్కలను తొలగించడం, పరిశుభ్రత పాటించడం, నీటి నాణ్యతను కాపాడడం ద్వారా చేపల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. చేపలలో వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే మత్స్యశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.
మత్స్యశాఖ అధికారులు శాస్త్రీయ విధానాలతో చేపల పెంపకం, నాణ్యమైన చేప పిల్లల వినియోగం, మిశ్రమ చేపల పెంపకం, కేజ్ కల్చర్ విధానాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతుల ద్వారా అధిక దిగుబడితో పాటు ఆదాయం పెంచుకోవచ్చని వివరించారు.
సదస్సుకు వివిధ మండలాల మత్స్యకార సహకార సంఘాల సభ్యులు, రైతులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గొనెల శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకటేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె. వేణుగోపాల్, ఫిషరీస్ శాస్త్రవేత్తలు జి. గణేష్, శేఖర్, జి. గంగారాం, మత్స్యశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గడప పూజ ప్రారంభం




**మహమ్మదాబాద్, మే 7 ( ప్రజా జ్యోతి  )**
మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ డి. మణెమ్మ-భీమయ్య శుక్రవారం గడప పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని అతి తక్కువ సమయంలో పూర్తి చేయడానికి గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. గ్రామ ఐక్యతతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం



**నాగర్ కర్నూల్ :ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)**
ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారంఅవుతుందని గుడిపల్లిసర్పంచ్ కోట్ల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండలంగుడిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇల్లు" పతకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమైందని పేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంతో వేలాది కుటుంబాలకు గృహ సౌకర్యం అందుతోందని ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేచారిత్రాత్మక నిర్ణయమని,ఏళ్ల తరబడి పేదలు ఎదురుచూసిన సొంతింటి కల ఈ పథకం వల్లే నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు,సాయి లీల,పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు ఆరు గంటలకే పని ప్రదేశానికి చేరుకోవాలి

**-ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన ఎంపీడీవో చెన్నమ్మ**

నాగర్ కర్నూల్ : మే 08 (ప్రజా జ్యోతి)
ఉపాధి కూలీలు ఉదయం 6:00 గంటలకి పని ప్రదేశానికి చేరుకోవాలని ఎంపీడీవో చెన్నమ్మ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన ఫీడర్ చానల్ పనులను పరిశీలించి ఉపాధి కూలిలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరంఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న మెట్ తో మాట్లాడి కూలీల హాజరును వివరాలను రెండు పూటలా సక్రమంగా సేకరించాలన్నారు. ఎండలు తీవ్రమవుతున్నందున ఉదయం 6:00 గంటలకే పని ప్రదేశానికి వెళ్లాలని అన్నారు.



# పట్టణ అభివృద్ధికి సహకరించిన..మున్సిపల్ కమిషనర్

**--- కౌన్సిల్ వీడ్కోలు సమావేశం ఏర్పాటు**

**--- ముఖ్యఅతిథిగా హా జరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**నాగర్ కర్నూల్ మే 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీ విరమణ 7వ తేదీ తో ముగిసిన విషయం విధితమే.. కాగా కౌన్సిల్ సభ్యులకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ డి మురళి సభ అధ్యక్షత వహించగా, కౌన్సిల్ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండో వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ రెండోవాడు అభివృద్ధికి పరిశుభ్రతంగా ఉండే విధంగా, శానిటరీ సిబ్బంది, రోడ్లు ఊడ్చే సఫాయి కార్మికులు ఎంతో సహకరించి కాలనీ శుభ్రంగా ఉండే విధంగా సహకరించిన కర్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు సుంకరి నిర్మల బాలరాజ్ పేర్కొన్నారు. అదేవిధంగా రెండో వార్డ్ అభివృద్ధికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ మురళి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. అదేవిధంగా సాయి నగర్ కాలనీలో ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించడం వల్ల మేము కౌన్సిలర్ అయ్యామని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాలనీవాసులు మరోమారు అవకాశం ఇవ్వాలని కాలనీ ప్రజలకు ఆయన వినమ్రంగ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ పదవి బిసి మహిళకు అచ్చంపేటలో కేటాయించడం ద్వారా రజక వర్గానికి చెందిన తమకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రజక మహిళలకు అవకాశమిస్తే, సాకలి ఐలమ్మ స్ఫూర్తితో..? పట్టణ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ డి మురళి కి కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలాజీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వంశీకృష్ణ పదవి విరమణ పొందిన కౌన్సిల్ సభ్యులకు మేమేంటో శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ వీడ్కోలు సమావేశంలో చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ డి మురళి, కౌన్సిల్ సభ్యులు తగరం శీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీ శంకర్, అప్ప శివ, అంతటి శివ, సుంకరి నిర్మల బాలరాజ్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గన్ని బ్యాగుల కొరతతో చిన్నంబావి రైతుల అవస్థలు

**పంట కొనుగోలులో నిర్లక్ష్యం తగదు: మాజీ ఎమ్మెల్యే**



**చిన్నంబావి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)**

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునే సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం దురదృష్టకరమని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో మొక్కజొన్న పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు గన్ని బ్యాగులు లేవని చెబుతూ పంట కొనుగోలును ఆలస్యం చేస్తున్నారని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రైతులు బహిరంగ మార్కెట్‌లో ఒక్కో గన్ని బ్యాగ్‌ను రూ.40 చొప్పున కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్యను మాజీ ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారం రోజులలోపు మొక్కజొన్న కొనుగోలు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. చిన్నంబావి మండలంలో పప్పుశనగ, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను రైతులు అధికంగా సాగు చేస్తారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటలను పూర్తిగా కొనుగోలు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న నాయకుడి సొంత మండలంలోనే రైతుల పంటల కొనుగోలులో అలసత్వం ప్రదర్శించడం బాధాకరమని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా నిలిచిందని, ప్రస్తుత ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. చిన్నంబావి మండల కేంద్రంలోని మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెల్లెపాడు గ్రామ సర్పంచ్ పెద్ద నరసింహ, బీఆర్ఎస్ నాయకులు రంజిత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, వడ్డేమాన్ రామకృష్ణ, డేగ శేఖర్, ఉగ్ర నరసింహ, గూడెపు శివారెడ్డి, హిట్లర్ నరసింహ, నాగరాజు, సంపంగి మద్దిలేటి, జేవీకే నాయుడు, సుధాకర్, మై చంద్ర, బాలగౌడ్, ఉపసర్పంచ్ బిచ్చన్న, వై స్వామి, కే వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో కూలీల మొబిలైజేషన్ పెంచాలి

**రోజువారీ పనుల పురోగతిని మెరుగుపర్చాలని డీఆర్‌డీఓ సూచన**

మే 8 (ప్రజా జ్యోతి)గండీడ్ మండలంలోని రంగారెడ్డి గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై శుక్రవారం డీఆర్‌డీఓ అధికారి పరిశీలన నిర్వహించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, కూలీల హాజరు, పనుల నాణ్యత, రోజువారీ పురోగతి తదితర అంశాలపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో మరింత మంది కూలీలను భాగస్వామ్యం చేయాలని, గ్రామ స్థాయిలో కూలీల మొబిలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయడంతో పాటు పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. కూలీలకు సమయానికి పని కల్పించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలో కొనసాగుతున్న చెరువు పూడికతీత, మట్టి పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఆయన, పనుల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే గ్రామస్థులతో మాట్లాడి పనులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. గ్రామంలో ఉపాధి అవకాశాలను మరింత పెంచేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## భక్తి భావం అలవర్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



గండిడ్, మే 8 (ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకుంటే మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడు మండలంలోని అంచన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని గణపతి, వీరభద్ర స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, బొడ్రాయి, నంది, శివలింగం, నవగ్రహాలు, నాగదేవత, ఎల్లమ్మ, పోచమ్మ, కోట మైసమ్మ, కట్ట మైసమ్మ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళాన్ని అందజేశారు.

కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రబిందువులుగా నిలుస్తాయని, యువత మంచి మార్గంలో నడవడానికి భక్తి భావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట నాయక్, దిడ్డికాడి గోపాల్, దోమ రాంచెంద్ర రెడ్డి, పట్లోళ్ల మహేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శీలం పెంటయ్య, కేశవులు, కోసిగి వెంకటేష్, పండు, పగడాల వెంకట్, కుందేటి లాలు, శీలం ఆంజనేయులు, కోసిగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను విజయవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**

నారాయణపేట ప్రతినిధి మే 08 ప్రజా జ్యోతి

జనగణనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. జనగణన-2027 కు సంబంధించి నిర్వహిస్తున్న స్వీయ గణన, ఇతర అంశాలపై శుక్రవారం హైదరాబాద్ నుంచి డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనకు సంబంధించి సూపర్ వైజర్లు, ఎన్నుమరేటర్ లకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినందున పకడ్బందీగా సెన్సెస్ ను పూర్తి చేయాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు రెండు రోజులే మిగిలి ఉండడంతో ఆయా జిల్లాలలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, తదితరులు పెద్ద ఎత్తున స్వీయ గణనలో పాలుపంచుకునేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మాట్లాడుతూ... జిల్లాలో ఒక్కో గ్రామపంచాయతీ కార్యదర్శికి 100 మందిని స్వీయ గణనలో పాల్గొనేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గణనకు సంబంధించి సూపర్వైజర్స్, ఎన్నుమరేటర్ లతో ఈనెల 9న సంబంధిత చార్జ్ అధికారులు ఎమ్యూమరేట్స్ తో సమావేశం నిర్వహించి దిశనిర్దేశం చేయాలన్నారు. ఎన్నుమరేటర్ లకు గణనకు అవసరమైన కిట్స్, గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. సెన్సెస్ కు సంబంధించిన హ్యాండ్బుకును క్షుణ్ణంగా చదువుకుని ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా గణనను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, సిపిఓ ఖాఘా వాహన్, ఏవో శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

